తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
29 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్

# ఆకస్మిక తనిఖీ

### బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28( జనంసాక్షి):** మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుబీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డ, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లతో కలసి ఆదివారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించిన బస్టాండ్ సరైన సౌకర్యాలు లేక శిధిలా వస్థకు చేరిందని ఎమ్మెల్యే బిఎల్అర్ మంత్రిదృష్టికి తీసుకొని రాగా స్పందించిన మంత్రి బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి తన వంతు సహకరిస్తానని అన్నారు. బస్టాండ్ లోని ప్రయాణికులను సౌకర్యాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికి కావలసిన చర్యలు వెంటనే చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ కోణతం జాన్ రెడ్డి, డిపో మేనేజర్ రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, మహబూబ్ అలీలో, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకి రామ్ రెడ్డి బెజ్జం సాయి, ధనవర్ సిద్దు, తలకొప్పుల సైదులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇప్పటి వరకు 45వేల మెట్రిక్ టన్నుల

# యూరియా సరఫరా

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లాలో ఇప్పటి వరకు 45వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.గత వానకలం సీజన్ లో 42వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని,గత సీజన్ తో పోలిస్తే ఈ సీజన్ లో 3వేల మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా రైతులకు సరఫరా చేసినట్లు తెలిపారు.జిల్లాలో అన్ని ప్రాధమిక వ్యవసాయ సహకార కేంద్రాలలో, ఆగ్రో రైతు సేవా కేంద్రాలలో, జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలలో సుమారు 100 కేంద్రాలలో యూరియా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు.ఈ వానకాలం సీజన్ లో మంచి వర్షాలు కురుస్తుండటం వలన వర్షపు నీటి ద్వారా కూడా నైట్రోజని పైరులకు అందుతుందని,ఈ వానకాలంలో సుమారుగా 70 శాతం వరిలో సన్న రకాలు సాగు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా బతుకమ్మ

# సంబరాలు

దుర్గా ఎల్లమ్మ శక్తిపీఠం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. శక్తిపీఠం అధినేత జయమ్మ నేతృత్వంలో జరిగిన ఈ సంబరాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. శక్తిపీఠం ఆధ్వర్యంలో అనేక ప్రజాయుత సంక్షేమ ఉపాధి కార్యక్రమాలు చేస్తామని భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలనుకుంటున్నామని జయమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో యాక్టర్ రాజేందర్ , తార్నాక రాజేందర్ యాదవ్ పాల్గొన్నారు.



## 22 నెలల కాంగ్రెస్ పాలనలో

# గ్యారంటీల జాడే లేదు

### మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్రంలో 22 నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్యారంటీల జాడే లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.అందుకే ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంచుతున్నామని అన్నారు.ఆదివారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని చివ్వెంల మండలం ఉండ్రుగొండ గ్రామంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను పంపిణీ చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు 6 గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. హామీలే కాకుండా ఇంటింటికి గ్యారెంటీ కార్డు కూడా ఇచ్చారని అన్నారు. గ్యారెంటీ కార్డులను దగ్గర పెట్టుకొని రాకుంటే వారికి గుర్తు చేయమని ఆనాడే చెప్పారని పేర్కొన్నారు.గ్యారెంటీ కార్డులు ఇచ్చి 22 నెలలు పూర్తయిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.వారు ఇచ్చిన గ్యారెంటీ కార్డుల ప్రకారమే ఎవరెవరికి మిగతా 2లో

# కొప్పోల్‌లో రసవత్తరంగా రాజకీయం




### సర్పంచ్ ఎస్సి (మేల్/ఫీమెల్), ఎంపిటీసీ జనరల్ మహిళా రీసర్వేషన్

**ఎంపిటీసీకి భారీ స్థాయిలో పోటీ**

**ఎంపిటీసీ పరిధిలో రెండు గ్రామ పంచాయతీలు**

**కొప్పోల్ జీపీలో 2400ఓట్లు**

**బుడ్డా రెడ్డి గూడెం జీపీలో 800 ఓట్లు**

**గుర్రంపోడు: సెప్టెంబర్ 28 (జనంసాక్షి)** గుర్రంపోడ్ మండలం కొప్పోల్ లో స్థానిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయం రసవత్తరంగా మారింది.దాదాపుగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో నేతలు పోటీకి సిద్ధం అవుతున్నారు. కొప్పోల్ సర్పంచ్ ఎస్సి కావడంతో ఎంపిటీసీ జనరల్ లేడి రిజర్వేషన్ వచ్చింది.దీంతో ఎంపిటీసీగా పోటీ చేయుటకు అధిక సంఖ్యలో నేతలు ముందుకు వస్తున్నారు.గత ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసిన భైరవోణి నగేష్, అయితగోని కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ పోల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు,యాదవ సామాజిక వర్గం నుండి మాజీ ఉప సర్పంచ్ శ్రీ రాములు బుడ్డరెడ్డి గూడెం నుండి మాజీ సర్పంచ్ బొమ్ము శ్రీనివాస్ బరిలో నిలిచే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.మెజారిటీ ఓట్లు కొప్పోల్ గ్రామ పంచాయతీలో ఉండటంతో లోకల్ అభ్యర్థులకే గెలిచే అవకాశం ఉంటుందనేది బహిరంగ రహస్యం.గతంలో కొప్పోల్ లో సర్పంచ్ గా పోటీ చేసి త్రిముఖ పోటీలో ఓడిన భైరవోణి నగేష్, అయితగోని కృష్ణ గౌడ్ కి ప్రజల్లో ఒకింత సానుభూతి కన్పిస్తుంది.యూత్ ప్రెసిడెంట్ కొత్త నాగరాజు, మాజీ సర్పంచ్ పోల శ్రీనివాస్ అధికార పార్టీ నుండి భరిలో ఉండే మిగతా 2లో

# గౌడ సంఘానికి మంత్రి పొన్నం వరాల జల్లు

## భవన నిర్మాణానికి 50 లక్షలు అందిస్తానని హామీ



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( జనంసాక్షి)**
మిర్యాలగూడ పర్యటన సందర్భంగా ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వరాల జల్లు కురిపించాడు. పట్టణంలోని ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన మంత్రిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌడ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలో మూడు కోట్ల రూపాయల అంతేనా తో నిర్మించనున్న సర్దార్ సర్వాయి పాపన్న కౌండిన్య భవనం నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరారు. స్పందించిన మంత్రి తనవంతుగా 50 లక్షల రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చారు. దీనిపై గౌడ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోలగానే జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోలగాని వెంకటేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, చౌగాని వెంకన్న, యాదగిరి, గురుమూర్తి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్యారంటీల జాడే లేదు

ఎంత బాకీ ఉన్నారో తెలిసేలా కాంగ్రెస్ పార్టీ బాకీని కార్డు రూపంలో అందిస్తున్నామని తెలిపారు. ఈ హామీలన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే లు చెప్పినవేనని అన్నారు. ఎవరైనా ప్రభుత్వాన్ని నిలదీస్తే అరెస్టులు, కేసులు పెడుతున్నారని తెలిపారు. యూరియా కోసం మహిళా రైతు చనిపోతే పరామర్శించ లేదన్నారు. రైతుల ప్రాణాలంటే ఈ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు. ఎన్నికలని ఇండ్ల ముందుకు వస్తే ఈ కార్డులు చూపించి ఆ పార్టీ నాయకులను నిలదీయాలని ఇంటింటికి తిరిగి కార్డులు పంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పెరుమాళ్ళ అన్నపూర్ణ, పుట్ట కిషోర్, మొరిశెట్టి శ్రీనివాస్, ఉప్పల ఆనంద్, జూలకంటి జీవన్ రెడ్డి, జీడి బిక్షం, నెమ్మాది వెంకటేశ్వర్లు, నరసింహారావు, బాబు నాయక్,సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బాలసైదులు గౌడ్, నాగయ్య, శ్రీరాములు, శ్రీనివాస్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కొప్పోల్‌లో రసవత్తరంగా రాజకీయం

అవకాశం ఉంది. ఏదేమైనా పార్టీలకు సంబంధం లేకుండా కొప్పోల్ లో మెజార్టీ ఓట్లు ఉన్నందున ఆ ఊరి అభ్యర్థి ఎంపిటీసీ గా గెలిచే అవకాశం ప్రస్పుటంగా కన్పిస్తుంది. లోకల్ నాన్ లోకల్ అనే ఫీలింగ్ కొప్పోల్ ప్రజల నుండి వస్తున్న నేపథ్యంలో అధికార, ప్రతి పక్ష పార్టీలు ఎవరికి టికెట్లు ఇస్తాయి, ఎవరు గెలుస్తారు అనేది ప్రధాన చర్చకు దారి తీస్తుంది.

# ప్రజలు చట్టాల గురించి అవగహన కలిగి ఉండాలి సీఐ చరమంద రాజు

## డెక్కన్ సిమెంట్ లేబర్ కాలనీలో పోలీసు ప్రజా బరోసా కార్యక్రమం



**పాలకవీడు (జనంసాక్షి)**
సూర్యపేట జిల్లా ఎస్పీ నరసింహ సూచనల మేరకు హుజూర్ నగర్ సిఐ చర మంద రాజు, ఎస్ఐ పాలకవీడు రువ్వ కొటేశ్, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, గరిడేపల్లి ఎస్ఐ నరేష్ లు పోలీసు ప్రజా బరోసా కార్యక్రమములో భాగంగా డెక్కన్ సిమెంట్ లేబర్ కాలనీలో పోలీసు ప్రజా బరోసా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హుజూర్ నగర్ సీఐ మాట్లాడుతూ డెక్కన్ సిమెంట్ లేబర్ ల గురించి మాట్లాడుతు ప్రజలు చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని,పని చేసే వద్ద ఏదైనా సమస్య ఉన్న యెడల పోలీసు వారిని సంప్రదించాలని అవసరమయితే డయల్ 100 కు ఫోన్ చేసి తక్షణ న్యాయం పొందవచ్చని తెలిపారు. ఎలాంటి మత్తు పదార్ధాలకు బానిస కావద్దని, ప్రజాశాంతికి బంగం కలిగించే విదముగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన యెడల ఊపేక్షించకుండా వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోబడును అని తెలిపారు.

## షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు

# ఆదర్శప్రాయుడు

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
షహీద్ భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శప్రాయుడని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు అన్నారు. షహీద్ భగత్ సింగ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచి దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ అని వారు కొనియాడారు. 1907 సెప్టెంబర్ 28న జన్మించిన భగత్ సింగ్ 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య, బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకటట్, అనంత ప్రకాష్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, గూడ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

## అనారోగ్యంతో బాధపడుతున్న దిరావత్ శిరీష కుటుంబ సభ్యులకు రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించిన మాజీ జెడ్పీటిసి మోతిలాల్





**పాలక వీడు(జనంసాక్షి)**
నేనున్నాను. అధైర్య పడవద్దని ఓ నిరుపేద కుటుంబానికి పాలకవీడు మాజీ జెడ్పీటిసి మాలోత్ మోతిలాల్ నాయక్ భరోసా కల్పించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన దీరావత్ శిరీష నేరేడుచర్ల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శిరీష కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఇప్పటికే శక్తికి మించి వేలాది రూపాయలు ఖర్చు చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 50వేలు ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యం చూపారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ తన వంతు ఆర్థిక సహకారంతో పాటుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి కూడా పరిహారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక సహకారం అందించిన మాజీ జెడ్పిటిసి మోతిలాల్ కు శిరీష కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బెట్టే తండా గ్రామ శాఖ అధ్యక్షులు బండవత్ నాగేష్ నాయక్, బండవత్ శ్రీను, మాలోతు శ్రీను ,బండవత్ కిషన్, మాలోతు నాగేశ్వరావు, మాలోతు నాగు, ధీరావత్ మంగ్య, బండవత్ నాని ,డాక్టర్ సందీప్, మలోతు సందీప్ నాయక్, మలోతు ప్రసాద్ నాయక్, ధీరవత్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టీ సామాజిక వర్గాల ఓటర్లు లేకచోట రిజర్వేషన్లు కేటాయించటం విడ్డూరం

### సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** మండలంలోని కొన్ని గ్రామాలలో ఎస్టీ రిజర్వేషన్లు సరైన పద్ధతిలో ప్రకటించలేదని, మాడ్గులపల్లి మండలకేంద్రంతో పాటుతో పుచర్ల, గ్యారకుంటపాలెం గ్రామాలలో ఎస్ టి ఓటర్లు ఎక్కువగా ఉన్నప్పటికీ అక్కడ ఇప్పటివరకు ఎస్టీ రిజర్వేషన్ కేటాయించలేదని సిపిఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ తెలిపారు . ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేష న్ ప్రకటించిన గ్రామాలలో ఒక వార్డుకు సరిపోయే ఓటర్లు లేనటువంటి గ్రామాలలో ఎస్టీ రిజర్వేషన్ కేటాయించిన అధికారులు ఏ పద్ధతిన ఎంపిక చేశారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఎస్టీ రిజర్వేషన్లను ఎస్టీ జనాభా ఎక్కువ ఉన్న గ్రామాలలో ఇవ్వాలని అధికారులు ప్రకటించిన ఎస్టీ గ్రామాలైన ఇందుగుల అభంగాపురం గజలాపురం గ్రామాలలో ఎస్ టి ఓట్లు ఒకటి రెండు మాత్రమే ఉన్న పరిస్థితి రిజర్వేషన్ ప్రకటించిన వార్డులలో కనీసం పోటీ చేసే ఓటర్లు లేకపోవడంతో శోచనీయమన్నారు. రిజర్వేషన్లు ఎక్కువ ఓటర్లు ఉన్నటువంటి ఎస్టీ గ్రామాలకు కేటాయించాలని ఆయన కోరారు.

## తిరుగుడు వెంకటేష్ యాదవ్ సేవలు మరువలేనివి



**రామన్నపేట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నపేట మండల నీర్నెముల గ్రామ మాజీ సర్పంచ్ క్రీస్తు శేషులు తిరుగుడు వెంకటేష్ యాదవ్ 15 వ వర్ధంతి సందర్భంగా వారి సమాధి వద్ద పూలమాలవేసి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నీర్నెముల గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ యాదవ్ మాట్లాడుతూ వెంకటేష్ సేవలు మరువలేనివని ప్రజల మన్ననలు పొందిన మహా నేతగా కీర్తి గడించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలకుంట్ల రాజు, నోముల ప్రవీణ్, ఆవుల పర్వతాలు, ఆవుల క్రాంతికుమార్, నోముల చిరంజీవి,స్వామి సామాజిక కార్యకర్త నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఎస్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కోదాడ , సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ లో ఆదివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మలను స్వయంగా తయారు చేసి వాటికి పూజలు చేశారు. బతుకమ్మ ఆడుతూ ఆట, పాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ జీ వీ , పలువురు లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జరిగే సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణంలో నేడు జరిగే సద్దుల బతుకమ్మ సంబరాలలో భాగంగా మహిళల సౌకర్యార్థం పట్టణంలో,విలీన గ్రామాలలో మొత్తం 44 ప్రాంతాలలోని 33 నిమజ్జనం ప్రాంతాలలో లైటింగ్ ,భారీ కేడింగ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హనుమంత రెడ్డి తెలిపారు. బతుకమ్మ సంబరాలలో మొదటి రోజు నుండే బతుకమ్మ ఆడు ప్రాంతాలలో క్రషర్ పౌడర్ తో పరిసరాలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. సద్దుల చెరువు కట్టపై 7 ప్రాంతాలలో, విలీన గ్రామాలలో బతుకమ్మలను నిమజ్జనం చేయుటకు గాను 220 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఎవరు కూడా చెరువులోకి పోవద్దని అన్నారు.



## ఘనంగా టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో ఆ పార్టీ నాయకులు భారీ కేక్ కట్ చేసి టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్, బొమ్మగాని సైదులు,బొల్లె సైదులు,మీర్ అక్బర్,అంజయ్య, చింతకాయల జానయ్య, సురేష్,బోళ్ల కరుణాకర్, మల్లేష్, కవిత, శేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వట్టె జానయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు

**కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేస్తున్న జిల్లా నాయకులు ఆవుల అంజయ్య**

**పెన్ పహాడ్, సెప్టెంబర్ 28 (జనం సాక్షి) :** బీసీ ఉద్యమ నేత, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోనీ టీ ఆర్ పి జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్చి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పార్టీ కార్యకర్తలకు స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆవుల అంజయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాదీపం మా జానయ్య యాదవ్ మరెన్నో ఉన్నత పదవులు చేపడుతూ ప్రజాసేవలో ముందుకు వెళ్లాలని, నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యల్లావుల కోటేష్, గడ్డం శంకర్, జాల నాగరాజు, సందీప్, కిషన్, రమేష్, శ్రీకాంత్, గోపి, హనుమయ్య, నాగయ్య, రాము, గడ్డం వెంకటేష్, మహేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## అధిక ధరలకు కొబ్బరికాయలు అమ్మడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**ఆత్మకూరు ఎస్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని నిమ్మికల్లు శ్రీ దండ మైసమ్మ ఆలయం వద్ద నిబంధన విరుద్ధంగా కొబ్బరి కాయలు వేలంపాటదారుడు పది రూపాయలు అధిక ధరకు అమ్ముతున్నట్లు వాటి అరికట్టడంలో ఎండోమెంట్ అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నాడని ఆదివారం గ్రామస్తులు నిలదీశారు. నెమ్మికల్ ఆలయ%శీ% వద్ద ఈఓ జయరామయ్య తో మాట్లాడారు. గత 15 రోజులుగా కొబ్బరికాయల కాంట్రాక్టర్ దండు మైసమ్మ ఆలయం వద్ద చిల్లర కోట్లకు 30 రూపాయలకు ఇవ్వాల్సి ఉండగా 40 రూపాయలు అమ్ముతున్నాడని జిల్లా కలెక్టర్కు స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ అదేవిధంగా కొనసాగుతుండడం తో ఆదివారం గ్రామస్తులు ఈవో జయరామయ్యను నిలదీశారు.



నిబంధనలకు విరుద్ధంగా కొబ్బరికాయలు పది రూపాయలకు అధికంగా అమ్మడంతో చిల్లర కోట్ల వాళ్లు 50 నుండి 70 రూపాయల అడ్డగోలుగా విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు. కొబ్బరికాయల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వేస్తున్నారని ఒత్తిడి చేయడంతో కాంట్రాక్టర్ నోటీసులు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగానిసత్యం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడువీరబోయిన వెంకన్న, వార్డ్ మెంబర్లు కళ్లేపెల్లి కర్ణాకర్, గోళికర్నాకర్ యడవెల్లి మధు, బుడిగే సైదులు,జట%శీ%గి రామ నర్సు, బొప్పని రేణుక, మహేష్ గణేశ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### కొబ్బరికాయల కాంట్రాక్టర్కు నోటీసులు అందజేశాను: ఈఓ జయరామయ్య..

దండు మైసమ్మ ఆలయం వద్ద నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరలకు కొబ్బరికాయలు అమ్ముతున్న కాంట్రాక్టర్ కు నోటీసులు అందజేశాను. చిల్లర షాపులు 40 రూపాయలకు కొబ్బరి కాయలు అమ్మే విధంగా ఆలయ సిబ్బంది తో చెప్పించామని తెలిపారు.

హాలియా మున్సిపాలిటీ సాగర్ రోడ్డులో కేవిస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద కుకడాల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారుడు కుక్కడాల సాయి ప్రకాష్ సౌజన్యంతో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# దేశం కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ఆర్ఎస్ఎస్

**❑ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ❑ఆకట్టుకున్న పద సంచలన్.శివరామకృష్ణ**

**నేరేడుచర్ల .భూదాన్ పోచంపల్లి, (జనంసాక్షి ) :** దేశం కోసం ధర్మం కోసం స్వచ్ఛందంగా పనిచేసే స్వచ్ఛంద సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అని వనవాసి కళ్యాణ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి ఆదరణీయ శివరామకృష్ణ అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ ప్రాంగణమందు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం జరిగాయి. ముఖ్యఅతిథి అలక సైదిరెడ్డి తో కలసి ఆయన విజయదుర్గ దేవి భారతమాత హెగ్డే వార్ గురూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ఆర్ఎస్ఎస్ అని1925 విజయ దశమి రోజున నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బాలిరాం హెడ్గేవార్ ప్రారంభించారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేడు ప్రారంభించారని భారతదేశ చరిత్రలో ఒక విశిష్ట స్థానం సంపాదించింది అని అన్నారు అన్నారు దేశ సేవ %-% సమాజ నిర్మాణం అనే మహత్తర లక్ష్యంతో ప్రారంభమైన ఈ సంస్థ నేటి వరకు లక్షలాది మంది స్వచ్ఛంద కార్యకర్తలతో విస్తరించి, దేశవ్యాప్తంగా అతిపెద్ద సామాజిక సేవా సంస్థగా నిలిచింది అని తెలిపారు. నూరేళ్ల ప్రయాణంలో ఈ సంఘం చేసిన సేవలు, క్రమశిక్షణ, దేశభక్తి దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలిచాయి. ఈ శతాబ్ది ఉత్సవాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా, సేవా భావానికి సంకేతంగా నిలుస్తున్నాయి. ప్రపంచం మొత్తం భారతదేశ కుటుంబ వ్యవస్థ గురించి మాట్లాడుకుంటున్నాయని భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు ఆచరిస్తున్నారు అన్నారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాలేదు. సహజ విపత్తులు సంభవించినప్పుడు సహాయక చర్యలు చేపట్టడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు, సామాజిక ఐక్యత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక రంగాల్లో ఇది ముందంజలో ఉన్నది అన్నారు.యువతలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందించడానికి కృషి చేస్తుందన్నారు. అంతకుముందు శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాంగణం నుండి భగవధ్వజాన్ని ప్రదర్శిస్తూ పద సంచలన్




ప్రారంభించి నేరేడుచర్ల పట్టణపుర వీధులలో రూట్ మార్చి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ రాష్ట్రీయ స్వయంసేవక్ సభ్యులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొనతం సీతారాం రెడ్డి, గెల్లి శ్రీనివాస్ తాటికొండ శ్రీనివాస్ రెడ్డి, మా శెట్టి మోహన్, నోముల మల్లేశం వాసు గారినే సతీష్, నీల శ్రీనివాస్ వీరవెల్లి కోటేశ్వరరావు, కట్టా వెంకటరెడ్డి, బాలకృష్ణ బాలకృష్ణ సభావత్ రాము, గంట సంపత్, చల్లా శ్రీలత రెడ్డి, వీరవెల్లి శ్రీలత, విశాలాక్ష్మి, కందిబండ వాసంతి, కందిబండ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతంగా మహా అన్నదాన కార్యక్రమం

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**
దేవీ నవరాత్రులలో భాగంగా నేరేడుచర్ల పట్టణంలోని రాంపురం వేంచేసియున్న కనకదుర్గ మాత ఆదివారం నాడు మహా చండీ అవతారంలో భక్తులను దర్శనమిచ్చారు. అనంతరం జరిగిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై ఎ. రవీందర్ ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 1500 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోట్లగడ్డ యూత్ కమిటీ సభ్యులు కొమరాజు శ్రీను, సరికొప్పుల నాగేశ్వరరావు, కొణతం నాగిరెడ్డి ,రంగారెడ్డి, రాగిరెడ్డి వెంకటరెడ్డి ,నూకల వెంకటరెడ్డి, కట్ట వెంకటరెడ్డి, కట్టా సత్యనారాయణ రెడ్డి, కట్ట చిన్న వెంకటరెడ్డి, షర్టు శంకర్, సైదులు, సుధీర్ రెడ్డి, కళింగ రెడ్డి, చిలక రాజు రవి, నాగయ్య, వంశీ, పాషా, కే సైదులు, గణేష్, షర్టు చందు, నరేందర్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీ స్పందనతో...బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**25 వేల ఆర్థిక సహాయం చేసిన సినీ హీరో కృష్ణ సాయి**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( జనంసాక్షి)**
అకస్మాత్తుగా జరిగిన ప్రమాదంలో చేతిని కోల్పోయి ఇబ్బంది పడుతున్న పేద కుటుంబానికి సహాయం అందించేందుకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు చూపిన చొరవతో ఆ కుటుంబానికి సినీ నటుడు చేతులు మీదుగా 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందింది. ఆదివారం పట్టణంలోని డిఎస్పి కార్యాలయంలో సినిమా హీరో కృష్ణ సాయి బాధితుడు త్రిపురారం మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రెమడాల నరసింహా కుటుంబానికి 25 వేల రూపాయల చెక్కును అందజేశారు. చెట్లను మిషన్లతో తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కోత మిషన్ తగిలి నరసింహ చెయ్యి పూర్తిగా కట్ అయిపోయింది. దీంతో నిరుపేద కుటుంబం ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు చారిటబుల్ ట్రస్ట్




నిర్వహిస్తున్న సినీ నటుడు కృష్ణ సాయి కి విషయం తెలపడంతో స్పందించిన ఆయన సహాయం చేసేందుకు ముందుకు వచ్చాడని తెలిపారు. ఈ సందర్భంగా నరసింహ కుటుంబం కృష్ణసాయి కి, డిఎస్పి కి, త్రిపురారం ఎస్సై నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎస్సై వైప్రసాద్, తాజా మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్, వార్డు సభ్యుడు నర్సింగ్ నాగయ్య, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్, ఎంపీటీసి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

**చిలుకూరు,సెప్టెంబర్ 29(జనంసాక్షి):**
మండలంలోని ఎంపీడీవో కార్యాయలంలో 17 గ్రామ పంచాయితీ వార్డులకు శనివారం రిజర్వేషన్ ఖరారు చేశారు. మహిళ స్థానాలను లాటరీ పద్దతిలో రిజర్వేషన్ కల్పించారు. మండల పరిధిలోని ఎంపిటీసీలు, సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవో కార్యాలయంలో నిర్ధారించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ రెండు స్థానాలకు జనరల్ ఖరారు చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ మహిళా రిజర్వేషన్లను నిర్ణయించగా.. 2024లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే ఆధారంగా బీసీల రిజర్వేషన్లను ఖరారు చేశారు. మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 32,899, పురుషులు 15,915, మహిళలు 16,984, 17 గ్రామ పంచాయతీలు, 158 వార్డులకు 158 పోలింగ్ కేంద్రాలు , 11 ఎంపిటీసీ స్థానాలు, ఒక జడ్పిటిసి లకు 57 పోలింగ్ కేంద్రాలు.
సర్పంచ్ల రిజర్వేషన్లు ఇలా.. ఆచార్యులగూడెం(ఎస్సీ), ఆర్లెగూడెం(జనరల్), బేతవోలు (బీసీ), చెన్నారిగూడెం(ఎస్సీ మహిళ), చిలుకూరు(బీసీ), దూదియాతండ(జనరల్), జానకీనగర్(జనరల్ మహిళ), జెర్రిపోతులగూడెం(ఎస్టీ మహిళ), కొమ్ముబండ తండా (ఎస్టీ), కొండాపురం(ఎస్సీ), మాధవగూడెం(బీసీ మహిళ), నారాయణపురం(బీసీ మహిళ), పోలేనిగూడెం(బీసీ), రామాపురం(బీసీ), రామచంద్రానగర్ జనరల్ మహిళ), సీత్లాతండ(జనరల్), సీతరాంపురం(బీసీ మహిళ) లకు కెటాయించారు.ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇలా.. మండలంలోని ఆర్లెగూడెం(జనరల్), బేతవోలు-1(బీసీ), బేతవోలు-2 (జనరల్), చెన్నారిగూడెం(ఎస్సీ మహిళ), చిలుకూరు-1(బీసీ మహిళ), చిలుకూరు-2 (బీసీ), దూదియాతండ(జనరల్ మహిళ), జెర్రిపోతుల గూడెం(ఎస్టీ), కొండాపురం(బీసీ), నారాయణపురం(బీసీ మహిళ), రామాపురం(ఎస్సీ)లకు కెటాయించారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార పార్టీతో కలిసి పని చేయాలని సిపిఐ పిలుపు

**చిలుకూరు, సెప్టెంబర్ 29(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని స్థానిక దొడ్డ నరసయ్య భవన్ సిపిఐ కార్యాలయంలో తాళ్లూరి పెద్ద మల్లయ్య అధ్యక్షతన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయాలని సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాలలో పార్టీ బలబలాలు, పోటీ చేసే స్థానాలు వీటన్నిటిపై గ్రామ గ్రామాన పార్టీ నాయకత్వంతో మరియు కార్యకర్తలతో పూర్తిస్థాయిలో చర్చించిన తర్వాత రాష్ట్ర జిల్లా నాయకుల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తులు అవగాహన చేసుకుని కలిసొచ్చే పార్టీల మద్దతుతో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి పోటీ చేయడానికి మండల కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించామని అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల్లో



పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ సమిష్టి కృషితో పార్టీ మరియు మిత్రపక్షాల అభ్యర్థుల గెలుపు కోసం కుల,మతాలకు అతీతంగా పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, కాంపాటి వెంకటయ్య, కొండ కోటయ్య, పిల్లుట్ల కనకయ్య, చేపూరి కొండలు, రెమిడాల రాజు, దొడ్డ వెంకటయ్య, దొడ్డ నాగేశ్వర్ రావు, అలివేలు, తాళ్లూరి వెంకటయ్య, కందుకూరి వెంకటయ్య, ఇస్లావత్ హోలియా, భిక్షమ రెడ్డి, పోరండ్ల మట్టయ్య, కస్తూరి సైదులు, సుల్తాని వెంకటేశ్వర్లు, సిరాపురపు శ్రీను, బాలెబోయిన రాంబాబు, కొడారు శ్రీను, కట్టెకోల నాగేశ్వర్ రావు, వడ్డేపల్లి కోటేష్, కృష్ణయ్య,గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి జాబితా నుండి లంబాడీలను వెంటనే తొలగించాలి

## ❑ గిరిజన ఆదివాసి మండల నాయకులు : పాయం నరసింహారావు



**ఆళ్లపల్లి మండలంసెప్టెంబర్.28 (జనంసాక్షి)** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించుటకు ఆళ్లపల్లి గిరిజన ఆదివాసీల ఆధ్వర్యంలో చలో భద్రాచలం మహా ధర్నా కార్యక్రమం.గిరిజన ఆదివాసి మండలం నాయకులు పాయం నర్సిహారావు,పాయంనరసింహారావు మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని చలో భద్రాచలం లో జరగబోయే మహాధర్నాను విజయవంతం చేయుటకు ఆళ్లపల్లి మండలం నుండి ఆదివాసి గిరిజనలం ఉద్యమంగా. బయలుదేరుతున్నామని అన్నారు తరతరాలుగా గిరిజనులకు అన్యాయమే జరుగుతుందని లంబాడీలు మా ఆదివాసులను ఎస్టి కోయ పేరు చెప్పుకొని మాకు రావాల్సిన సబ్సిడీ లైన ప్రభుత్వ కోటాలైన రానివ్వట్లేదని అన్నారు ఎస్టీ జాబితా నుండి తొలగిస్తేనే మాకు న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కొమరం బన్నీ, పాయం సతీష్,పాయం సత్యనారాయణ,పాయం చంద్రం, కొమరం వెంకటకృష్ణ,పాయం రమేష్, ఆదివాసి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ర్యాబిస్ దినోత్సవం..

**మణుగూరు సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా మణుగూరు ప్రాథమిక పశు వైద్యశాలలో వ్యాక్సిన్ క్యాంప్ ఆదివారం నిర్వహించారని పశు సంవర్ధక శాఖాధికారి డా,, సరస్వతి అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య, పరిశ్రమల శాఖాధికారి డా,, ఎం వెంకటేశ్వర్లు, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ డా,, సత్యప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ మధ్యకాలంలో పెంపుడు కుక్కల వల్ల పెంపకం దారులు మృత్యువాత పడుతున్నారు. అలాగే వీధి కుక్కల వల్ల కూడా చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా మణుగూరు ప్రాథమిక పశువైద్యశాల నందు 82 పెంపుడు కుక్కలకు మూడు పెంపుడు పిల్లులకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరిగిందన్నారు.రేబిస్ వ్యాధి తీవ్రతను ప్రజా ఆరోగ్య దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పెంపకం దారులకు వివరించారు. వ్యాధి వ్యాప్తి చెందే తీరు వ్యాధి సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను పెంపుడు జంతువుల యజమానులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్య శాఖాధికారి డా,, సరస్వతి, పశు వైద్య శాఖాధికారి డా,, బాలకృష్ణ జవాన్, ప్రతాప్ లైవ్ స్టాక్ అసిస్టెంట్, బి వెంకటేశ్వర్లు, వెటర్నరీ అసిస్టెంట్, సత్యనారాయణ, వీరభద్రం, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు,

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

## చండీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



**ఎంపీ సెంటర్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల వ్యవసాయ శాఖ అధికారి తారాదేవి, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము**





**కామేపల్లి సెప్టెంబర్ 28(జనంసాక్షి):** శరన్నవరాత్రి ఉత్సవాలు మండలంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి ఏడవ రోజు అయిన ఆదివారం దుర్గాదేవి చండీమాత అలంకారంతో దర్శమించింది మండల కేంద్ర మైన కామేపల్లి లో ఎంపీ సెంటర్లో నూగురు మందిరంలో రామకృష్ణాపురం శ్రీరాంనగర్ తండాల్లో ఏర్పాటుచేసిన మండపాలలో దుర్గాదేవి చండీమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది అనేకమంది మహిళలు భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం మహా చండీ హెూమం జరిగింది ఎంపీ సెంటర్లో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు సుమారు వెయ్యి మంది పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానీ మండల వ్యవసాయ అధికారి బి తారాదేవి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నిర్వాకులు మహంకాళి రామ నర్సయ్య గుప్తా.వినయ్ కుమార్. వివిధ పార్టీల చెందిన జిల్లా మండల నాయకులు అంతోటి అచ్చయ్య.రాందాస్ నాయక్ రంగారావు.రామారావు.రాజు నాయక్ శ్రీను.హనుమంతరావు భవాని మాలాధారులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ఖరార్ చేయాలి

### పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్

**టేకులపల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** గ్రామపంచా యతీ వార్డులకు రిజర్వేషన్లు డ్రా తీయడం వలన తీవ్ర అన్యాయం జరుగుతుందని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఖరారు చేయాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు నోముల భానుచందర్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్పిటిసి,ఎంపీటీసీ,గ్రామ పంచాయతీ వార్డులు జనాభా కనుగుణంగా కాకుండా ఇష్టాను రీతిలో రిజర్వేషన్ కల్పించడం సరైనది కాదన్నారు.గత ఎన్నికల్లో ఎలా అయితే రిజర్వేషన్ కల్పించారో ఆ ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించకపోవడం దీని వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.అదే విధంగా రొటేషన్ పద్ధతిలో కాకుండా జనాభా ప్రాతిపదిగిన రిజర్వేషన్ కల్పించకపోవడంతో తీవ్రమైన అభివృద్ధికి నష్టం కలిగే అవకాశం ఎక్కువగా ఉందని, వెంటనే రిజర్వేషన్ ప్రక్రియను పున:పరిశీలించి తక్షణమే డ్రా పద్ధతి కాకుండా పాత పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో న్యాయస్థానాన్ని అనుసరించా ల్సి వస్తుందని వారు అన్నారు.ఈ ప్రక్రియను సర్దు బాటు చేయాలని వారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి కైన ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని లేనిపక్షంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్, మండల అధ్యక్షులు కోడెం రవి, నాయకులు భూక్య లక్ష్మణ్,జార్జి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సినీ నటుడు వేణుమాధవ్ జయంతి వేడుకలు

**కోదాడ, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):** కోదాడ తెర సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో నవ్వులరేడు, సినీ హాస్యనటులు, నంది అవార్డు గ్రహీత వేణుమాధవ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన చేష్టల ద్వారా, హావభావాల చేత హాస్యాన్ని పలికిస్తూ విద్యార్థి దశ నుండే అనేక ప్రదర్శనలు ఇచ్చి అందరినీ రంజింపజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పాలూరి సత్యనారాయణ, కంచుకొమ్ముల శంకర్, గార్లపాటి వీరారెడ్డి, గుండెల సూర్యనారాయణ యాదవ్, షేక్ యాకూబ్, ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, బుడిగం నరేష్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరూప్, మచ్చ ఉపేందర్,కందిబండ ఉపేందర్ రావు, ప్రభాకర్ రావు,సతీష్ మొదలగు వారు పాల్గొన్నారు.






# ఘనంగా భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలు

**టేకులపల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** టేకులపల్లి మండల కేంద్రంలో భగత్ సింగ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఐ జిల్లా నాయకులు, మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ పాల్గొని భగత్ సింగ్ 118 వ జయంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువత స్ఫూర్తి దాయకమని, అటువంటి మహానీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలియజేసే బాధ్యత పాలకులదేనని వారు అన్నారు. భగత్ సింగ్ జయంతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు.తక్షణమే భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.( భగత్ సింగ్ భారత దేశ స్వతంత్రం కోసం చేసిన పోరాటం ఆలోచనలు ఆయన చూపిన కార్యచరణ మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయనితో అన్నారు. యువజనులతో మమేకమై ఉత్తేజ భరితమైన ఉద్యమాలు సాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్చూర్ జబ్బర్, వర్షిత్, కార్తీక్, మోహన్, చిన్న, కమల్, రవీందర్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మాణిక్యారంలో ఐద్వా బతుకమ్మ సంబురాలు

# ఐక్యతకు చిహ్నం బతుకమ్మ

కారేపల్లి, సెప్టెంబర్ 28(జనంసాక్షి) :
కారేపల్లి మండలం మాణిక్యారంలో ఆదివారం ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను జరిపారు. మనువాదాన్ని వ్యతిరేకిద్దాం... మహిళ హక్కులపై పోరాడుదాం.. అంటూ బతుకమ్మ సంబురాలను జరిపారు. మహిళలు బతుకమ్మలను పేర్చి గ్రామకూడలిలో ఉంచి పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ సంబురాం జరిపారు. ఈసందర్భంగా ఐద్వా మండలకార్యదర్శి కే.ఉమావతి మాట్లాడుతూ మహిళ ఐక్యతకు చిహ్నం బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో బతుకమ్మ కులమతాలకు అతీతంగా ప్రజలకు ఐక్యం చేసిన పండుగని అన్నారు. ఆదే స్ఫూర్తితో నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షత, వేధింపులపై పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు మేకల స్వరూప, పోతర్ల సునిత, రేపాకుల సుగుణమ్మ, బూసరాజు నాగమణి, వల్లపు వీరమ్మ, రాజమ్మ, సక్కుబాయి, రమ్య, మౌనిక, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక రిజర్వేషన్లలో అన్యాయంపై ఎమ్మెల్యేకు వినతి

**కారేపల్లి, సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**
స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లికి వచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి మండలంలో అధికంగా ఎస్సీ జనాభా ఉన్న సింగరేణి పంచాయతీలో ఉన్న రెండు ఎంపీటీసీ స్థానాలలో ఒకటి కూడా కేటాయించలేదని వినతిలో తెలిపారు. గడిచిన 10 ఏండ్లలో ఎస్సీలకు ఒక సీటు కూడా కేటాయించలేదన్నారు. ఈ సారి కూడా ఎస్సీలకు ప్రాతినిధ్యం దక్కక పోవటం ఎస్సీలను అవమానించ టమేనన్నారు. సింగరేణి ఎంపీటీసీ స్థానాలలో ఒక ఎంపీటీసీని ఎస్సీలకు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎస్సీలకు న్యాయం చేయటానికి కృషి చేస్తానని



హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదర్ల రాములు, తలారి చంద్రప్రకాష్, ఆదెర్ల శంకర్రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, ఆదెర్ల రామారావు, పిట్టల నాగరాజు, సోమందుల రాములు, మేదరి వీర ప్రతాప్, తడికమల్ల నరేష్, తోగర హరీష్, నందనూరి సురేష్, కొమ్ము ఉపేందర్, వేమూరి థామస్, భయ్యా నాగేశ్వరరావు, చీకుర్తి రవీందర్, మేదరి రాజా, గంపల వేణు తదితరులు పాల్గొన్నారు.

## కనుముక్కుల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 28(జనం సాక్షి):**
మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోట పుష్పలత మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామంలోని మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూలతో సుందరంగా పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో ఆటపాటలతో ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. సాంప్రదాయ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామం ఉత్సవమయంగా మారింది. అనంతరం ఉత్తమంగా పేర్చిన బతుకమ్మలను ఎంపిక చేసి మహిళలకు బహుమతులు అందజేశారు.



# డ్రగ్స్, గంజాయి వ్యతిరేక సమాజాన్ని నిర్మిద్దాం

**రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు యువకులు ఉద్యమించాలి**

**ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్**

**అడవిదేవులపల్లి జనంసాక్షి (సెప్టెంబర్ 28)**
అడవిదేవులపల్లి మండల కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్ గారి 118 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ గారి చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న జన్మించారనీ అన్నారు స్వాతంత్ర్య సమరయోధుడు, సోషలిస్ట్ విప్లవకారుడు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు. లాహోర్ కుట్ర కేసులో భాగంగా అసెంబ్లీలో బాంబు విసిరి, బ్రిటిష్ పాలకులచే 23 మార్చి 1931న ఉరితీయబడ్డారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఆయన ధైర్యం, దేశభక్తి ఇప్పటికీ ప్రేరణగా నిలుస్తాయి అన్నారు కాబట్టి ఆయన స్ఫూర్తితో విద్యార్థులు తమ ప్రాథమిక హక్కు అయినా విద్యా కోసం పోరాడాలని అన్నారు .ఇప్పుడు ఉన్న




ప్రభుత్వాలు వాళ్ల స్వార్థ రాజకీయాల కోసం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యారంగం పైన బలవంతంగా రుద్దుతుందని అన్నారు. విద్యార్థులు ఈ విద్యా విధానాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా భగత్ సింగ్ తన చివరి దశలో నన్ను ఉరితీయవద్దు, కాల్చి చంపండి అని కోరారు. అంటే తన దేశం పైన చివరి శ్వాస విడవాలని తన సంకల్పంతోటి అలా అన్నారు, కాబట్టి విద్యార్థులు చదువుకునే దశలో అంతటి సంకల్పంతో విద్యారంగంలో ముందుకు వెళ్లాలని అన్నారు. అదేవిధంగా యువత భగత్ సింగ్ ఆశయాలతో ముందుకు సాగాలి మాదకద్రవ్యాల పై వ్యతిరేకంగా పోరాడాలి అని అన్నారు. ఈ సమాజాన్ని డ్రగ్స్ వ్యతిరేక సమాజాన్నిగా తీర్చిదిద్దే బాధ్యత యువత పైన ఉందని వారన్నారు. కాబట్టి డ్రగ్స్ నిర్మూలన చేసే కర్తవ్యాన్ని భగత్ సింగ్ తెగువతో యువత తీసుకొని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శివమణి, కార్తీ, శివ ,కిరణ్, సిపాయి ,వంశీ, వరుణ్, నాగు ,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఎన్నికలు

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పొత్తూరి నర్సిమ్హారావు యాదాద్రి భువనగిరి జిల్లా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ )కమిటీ కి ఎన్నికలు నిర్వహించ బడినవి , ఎన్నికల అధికారిగా డాక్టర్ టి జ్ఞానేశ్వర్ , సహాయ ఎన్నికల అధికారిగావెంకటయ్యగౌడ్ ఆధ్వర్యం లో యాదాద్రి భువనగిరి జిల్లా కు ఎన్నికలు నిర్వహించబడినవి. అధ్యక్షులుగా యెర్ర గుంట వెంకటేశం , ఉపాధ్యక్షులు కరిపె నర్సింగరావు,ఉపాధ్యక్షులు కె , సత్య నారాయన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దర్గా యి నర్సింగరావు,సమ్యుక్త కార్యదర్శులుగా బందారు బిక్షపతిరెడ్డి , సమ్యుక్త కార్యదర్శిగా యెర్రగుంట విఠల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గౌరవ సలహాదారుగా శ్రీ పూర్ణచందర్ రాజు కార్య నిర్వాహక సభ్యులు – మండలానికి ఒక్కరు చొప్పున దొంతసుమిత్ర , శ్రీరాం సత్తయ్య , గుంటి యాదగిరి ,ఆర్ , రామ చంద్రారెడ్డి, యం.విష్ణు మూర్తి ,యండి గౌస్, వి , బ్రహ్మచారి ,జెట్ట యాదగిరి



,ఒగ్గు క్రిష్టోపర్ ,రాపోలు సత్తయ్య ,కె రాములు హాజరై నారు . రాష్ట్ర అధ్యక్షులు శ్రీ నర్సిమ్హారావు సందేశమిస్తూ , వికలాంగులు , ట్రాన్స్ జెండర్స్ శాఖ నుండి , వయోవృద్ధుల శాఖను వేరు చేసి ఒక నూతన కమీషన్ ను ఏర్పాటు చేయాలని , వేధింపుల కేసులకు వయోవృద్ధులు మీ గ్రామాలలోని మీసేవ సెంటర్ ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపినారు, యెర్రగుంట వెంకటేశం నూతన అధ్యక్షునిగా ప్రమాణం చేసి , తన కమిటీ సభ్యులచే ప్రమాణం చేయించినారు, తనపై ఉన్న గురుతర బాధ్యతను సక్రమముగా నెరవేర్చగలనని తెలిపినారు, వయో వృద్ధుల సమస్యలను తీర్చుటకు కృషి చేస్తానని తెలిపినారు .

## ఈ పంచాయతీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కు శుభాకాంక్షలు తెలిపిన కందుల వెంకన్న..

**కనగల్, సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**
రాష్ట్ర ఈ పంచాయతీ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ పంచాయతీ జిల్లా బాధ్యులు పాల్గొని రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా కొనగల మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఈ పంచాయతీ ఆపరేటర్ గా గావిధులు నిర్వహిస్తున్న కందుల వెంకన్న మహేష్ ను కలిసి బొకేం ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.



# కల్లూరులో ఉల్లాసంగా ఉత్సాహంగా గీతాంజలి

## విద్యాలయం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కల్లూరు సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిసాము చదువులమ్మ చెట్టు నీడలో అంటూ ఖమ్మం జిల్లా కల్లూరు గీతాంజలి హై స్కూల్ లో 2004-..2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం నాడు కల్లూరు పట్టణంలోని నక్షత్ర రెస్టారెంట్ లో ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది . వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు ఆ లింగం చేసుకొని నిక్ నేమ్ తో పిలుచుకున్నారు. వారందరూ చదువుకున్న రోజులలో చేసిన అల్లర్లు, తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సుమారు 20 సంవత్సరాలు తర్వాత మనమందరం ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అంటూ ఆనందోత్సవాలతో పండుగ వాతావరణం లో సరదాగా గడిపారు. వివిధ హోదాలో పూర్వ విద్యార్థులు స్థిరపడి ఉన్నారని ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. తమకు విద్య నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ , చిన్ననాటి రోజుల్లో ఆడుకున్న ఆటలు, సాధించిన విజయాలను చెప్పుకుంటూ ఈ హు అపూర్వ విద్యార్థుల కలయిక సమ్మేళనం రోజును ఒక అమూల్యమైన రోజుగా జీవితంలో మర్చిపోని రోజు అని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రబృందం పాల్గొన్నారు.



# గుడిసెలు లేని గ్రామాలుగా రాష్ట్రం

**చంద్రుగొండ, సెప్టెంబర్ 28( జనం సాక్షి):**
రాష్ట్రంలో గుడిసెలు లేని గ్రామాలు గారికి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ నాయకులు వ్యాసం కాశీ విశ్వనాథ్ మాజీ ఎంపీపీ గూగులోతుబాబు అన్నారు. ఆదివారం పోకల గూడెం గ్రామంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలతో ఎస్టీలకి మంజూరైన ఇరవై ఒక్క ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలోనే అశ్వరావుపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరై వాటిని శరవేగంతో నిర్మిస్తున్న మండలం గా చంద్రుగొండ గుర్తింపు రావడానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేసిన కృషి అమోఘమని వారు తెలిపారు. మొదటి విడతగా 57 ఇల్లు మంజూరయ్యాయని అవి ఒడి ఒడిగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె రామకృష్ణ బోడా శీను ఎం లక్ష్మణ్ ధారావత్ అఖిల్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో గేదె మృతి

**కారేపల్లి, సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**
విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం విశ్వనాథపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. విశ్వనాథపల్లికి చెందిన దొంతు దాసు తన పాడి గేదె ను ఆదివారం మేతకు గ్రామ సమీపంలోని సుబాబుల్ తోటకు తీసుకెళ్లాడు. సుబాబుల్ తోటలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్ లైన్ వైరు తెగి నెలపై పడి ఉంది. మేతకు వెళ్ళిని గేదె ఆ విద్యుత్ వైరు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. గమనించిన రైతు దాసు వెంటనే గ్రామస్తులకు తెల్పటంతో ఆ లైన్ విద్యుత్ ని నిలిపివేశారు. దీనికి సంబంధించి బాధిత రైతు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు.



# అభివృద్ధి సంక్షేమ మార్గంలో రాష్ట్ర ప్రభుత్వం

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కారేపల్లి, సెప్టెంబర్ 28(జనంసాక్షి) :
రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి, పేదల సంక్షేమ మార్గం నడుస్తుందని వైరా ఎమ్మెల్యే మాలాతో రాందాస్‌నాయక్ అన్నారు. కారేపల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల స్వంతింటి కల ఇందిరమ్మ ఇంటితో సాకారం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో 10 ఏండ్లు ఎదురు చూచిన అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లులేని పేదలను గుర్తించి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటమే కాక బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. అకాలవర్షాలతో నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయించి వారికి పరిహారం ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాసిరకమైన బతుకమ్మ చీరలను పంపిణి చేసిందని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అడపడుచులు అనందించేలా నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత సృష్టిస్తుందని దానిని అధికమించటానికి రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు.

**అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**
సింగరేణి మండలం బీటీ రోడ్ల పనులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. భాగ్యనగర్‌తండా నుండి పోలంపల్లి వరకు రూ.80 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, భజ్యాతండా-గిద్దవారిగూడెం వరకు రూ.170 లక్షలతో నిర్మించునున్న బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులు నాణ్యత లోపాలు లేకుండా గ్రామస్తులు పర్యవేక్షించాలని కోరారు. ఈకార్యక్రమంలో సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, బానోత్ రాంమూర్తి, బానోత్ దేవ్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, ఆలోత్ ఈశ్వరీనందరాజ్, బానోత్ రూప్ల, అజ్మీర ఈర్యా, కిలారి అప్పారావు, దారావత్ హేమలత బాలాజీ, అజ్మీర హేమ్లానాయక్, హట్కర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏజన్సీ సమస్యలు పట్టని ప్రభుత్వం

## ○అధ్వాన రహదారులతో అవస్థలు ○సమస్యలపై సీపీఐ(ఎం) పాదయాత్ర



**కారేపల్లి, సెప్టెంబర్ 28(జనంసాక్షి) :**
ఏజన్సీ ప్రాంతాలలో సమస్యలు ప్రభుత్వాని పట్టటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు విమర్శించారు. మాణిక్యారం ఉమ్మడి గ్రామపంచాయతీలో సమస్యలపై ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. మొట్లగూడెం నుండి మాణిక్యారం వరకు పాదయాత్ర సాగింది. మాణిక్యారం, చింతలపాడు, మొట్లగూడెం, కొత్తగుంపు గ్రామాల్లో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జీలో నిల్వ నీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు పాదయాత్ర బృందానికి తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మాణిక్యారం-మొట్లగూడెం గ్రామాల మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలి అవస్థలు పాలు చేస్తుందన్నారు. ఈ రహదారికి ఫారెస్టు అనుమతుల ఆటంకం, బిల్లులు చెల్లింపుల జాప్యం వంటి కారణాలతో నిలిచిపోతూ వస్తుందన్నారు. 15 ఏండ్లుగా ఈ రహదారి పనులు సాగటం లేదన్నారు. ప్రస్తుతం కంకర వేసి బీటీ ఆగి పోయిందన్నారు. రైల్వే శాఖ కారేపల్లి-చీమలపాడు రైల్వే ట్రాక్ చింతలపాడు వద్ద ఉన్న రైల్వే గేటు ను తొలగించి అండర్ బ్రిడ్జీ నిర్మాణం చేసిందన్నారు. ఈ బ్రిడ్జీతో చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు మరింత బాధలు తప్పటం లేదన్నారు. వర్షాకాలంలో నిరంతరంగా అండర్ రైల్వే బ్రిడ్జీలో నీరు నిల్వ ఉండి రాక పోకలు సాగటం లేదన్నారు. ప్రయాణికులతో పాటు చేను పనులకు వెళ్లటానికి రైతులు నడుము లోతు నీటిలో నుండి వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. గతంలో అండర్ బ్రినీటిలో పడి బాలుడు మృతి ఘటన ఉందన్నారు. బ్రిడ్జీలో నీరు నిల్వ లేకుండా రైల్వే శాఖ చూడాలన్నారు. ఊట్కూర్-ఎర్రబోడు-గాదెపాడు ఆర్టీసీ బస్ నిలిచివేశారని దానిని పునరుద్దించాలని డిమాండ్ చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఏజన్సీలో ప్రజలు ఎదర్కొంటున్న సమస్యలపై స్పందించి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం కాకుంటే బాధిత గ్రామాల ప్రజలను సమీకరించి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, దారావత్ వినోద్, సీపీఐ(ఎం) మండల నాయకులు కే.ఉమావతి, కరపటి సీతారాములు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్యా ఈర్యా, గుగులోత్ బాబురావు, వాంకుడోత్ సతీష్, దూడా రాములు, వాంకుడోత్ బాబురావు, భూక్యా నాగేశ్వరరావు, వల్లపు లింగయ్య, రమేష్, రాజమ్మ, వీరమ్మ, సునిత, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అబుదాబిలో బతుకమ్మ వైభవం



## ప్రవాస తెలంగాణీయుల సాంస్కృతిక సంబరం”
















**అబుదాబి, సెప్టెంబర్ 27 (జనంసాక్షి):** తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ప్రవాస తెలంగాణీయులు అబుదాబిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇండియా సోషల్ అండ్ కల్చరల్ సెంటర్ వేదికగా, తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సంబరాలు ఘనంగా జరిగాయి. ఎడారి ప్రాంతమైన అబుదాబిలో పూలు దొరకడం కష్టమైన నేపథ్యంలో, సంఘ నాయకత్వం ప్రత్యేకంగా తెలంగాణ నుండి వందలాది కిలోల పూలను తెప్పించి నగరాన్ని పూల వనంగా మార్చారు. శనివారం ఉదయం సామూహిక బతుకమ్మ తయారీతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి యు.ఏ.ఈ.లోని భారత రాయబార కార్యాలయం నుండి శ్రీ జార్జ్ జార్జ్ (%irst Secretary, Community Welfare and Coordination) ముఖ్య అతిథిగా విచ్చేసి, తెలంగాణ సంస్కృతిని ప్రశంసించారు. ఆయన ప్రవాస భారతీయుల సాంస్కృతిక అంకితభావాన్ని కొనియాడుతూ, “ఇలాంటి ఉత్సవాలు భారతీయతను ప్రపంచానికి పరిచయం చేస్తాయి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఇండియా సోషల్ అండ్ కల్చరల్ సెంటర్ గౌరవ అధ్యక్షుడు ( జయచంద్రన్ నాయర్, గౌరవ ఉపాధ్యక్షుడు షాజీ వి.కె., కర్ణాటక రాష్ట్ర సంఘం అధ్యక్షుడు సర్వోత్తమ్ శెట్టి, మహారాష్ట్ర మండల్ అధ్యక్షుడు విజయ్ మానె, బీహార్ మరియు ఝార్కండ్ సంఘ అధ్యక్షుడు దివాకర్ ప్రసాద్, ఇండియా ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ సంఘ అధ్యక్షుడు వినాయక్ ఆవాటే, సంపంగి మరియు బ్యూటికా సంస్థల యాజమాన్యం ప్రత్యేక అతిథులుగా పాల్గొని, ప్రవాస తెలంగాణీయుల సాంస్కృతిక చైతన్యాన్ని అభినందించారు. అలాగే, తమిళ సంఘం, మలయాళి సంఘం, కన్నడ సంఘం, మరాఠీ సంఘం, గుజరాతీ సంఘం, పంజాబీ సంఘం తదితర రాష్ట్ర సంఘాల ప్రతినిధులు ప్రత్యేక అతిథులుగా విచ్చేసి, బతుకమ్మ ఉత్సవాన్ని తమ హాజరుతో మరింత వైభవవంతం చేశారు. భారతీయ సమైక్యతకు ప్రతీకగా, వారు తమ సంఘాల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖ కవి, గాయకుడు డా. కోకిల నాగరాజు మరియు యువ గాయని సోనీ యాదర్ల ప్రత్యేకంగా ఇండియా నుండి విచ్చేసి తమ బతుకమ్మ ఆట పాట ల తో అందరినీ ఉర్రూతలూగించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలతో బతుకమ్మ ప్రాంగణం మరో తెలంగాణ ను తలపించింది. అందమైన బతుకమ్మలకు, ముందుగా వచ్చిన బతుకమ్మలకు, నాట్యం చేసిన మహిళలకు, అందంగా ముస్తాబైన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఇండియా నుండి తెప్పించిన పిండి వంటలుఅరిసెలు, గారెలు, బోబట్ల వంటి వంటకాలుఅందరినీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మ సంబరాలు ప్రతి సంవత్సరం మరింత ప్రాశస్త్యం పొందుతూ అందరి మన్ననలు పొందుతున్నందుకు కార్యవర్గానికి ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని కార్య నిర్వాహకులు రాజా శ్రీనివాస రావు, గంగారెడ్డి, వం శీ, సందీప్, గోపాల్, సతీష్, పావని, అర్చన, దీప్తి, పద్మజ తదితరులు తెలియ జేశారు “విదేశాల్లో కూడా బతుకమ్మను ఇంత ఘనంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం” అని నిర్వాహకులు తెలిపారు.



















